# సమర్చన

కోవెల సుప్రసన్నాచార్య

# సమర్చన

## సాహిత్య తాత్త్విక వ్యాసాలు

ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య

జాతీయ సాహిత్య పరిషత్

భాగ్యనగరశాఖ

ఆంధ్రప్రదేశ్

# SAMARCHANA

*by*

***Prof. Kovela Suprasannacharya***

November 2004

© Aurthor

Publication No. 85

**Jatiya Sahitya Parishat**
Bhagya Nagar Branch
3-4-705/4, Narayanaguda
HYDERABAD - 500 029

*For Copies:*

1. Author
   9-1-190 Girmajipet
   WARANGAL - 506 002
   Phone No.: 0870-2437999

2. Sahitya Niketan
   3-4-852, Barkatpura
   HYDERABAD - 506 029

3. All leading Book Stalls

*Printed at:*
Ashoka Krishna Offset Printers
Beside Radhika Theatre
Warangal-506 002
Phone: 0870 - 2427404

## అంకితం

పరమపూజ్యులు,

పరమహంస, పరివ్రాజకాచార్యులు

# శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి వారికి

మిము వర్ణింపగ వాక్కు లెట్లొదుగు స్వామీ, విశ్వచైతన్య సాంధ్య మహస్సంపుటి ! సృష్టి వెంబడిన దివ్యాదేశముల్ రూపులై కొమరై సాగిన ఆర్ష ధర్మమగు మీకున్ గూర్చు ఈ కాన్క సంతమమున్ గూల్చుత వాఙ్మయాధ్వముల ఆత్మ వ్యక్త చిద్రోచియై

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ మద్రామాయణము – తపోమయమైన ఇతిహాసము | ... | 1 |
| 2. | మహాభారత పరమార్థం | ... | 10 |
| 3. | పురాణము | ... | 23 |
| 4. | పోతన భాగవతానుశీలనము – అధ్యయన కీలకము | ... | 32 |
| 5. | భాగవత సౌందర్య సరస్సులో నల్లకలువ – శ్రీకృష్ణదేవుడు | ... | 44 |
| 6. | సాహిత్య సంప్రదాయము | ... | 52 |
| 7. | ప్రాచీన సాహిత్య వ్యక్తిత్వము | ... | 60 |
| 8. | అన్నమయ్య కవితా సౌందర్యము | ... | 67 |
| 9. | తాళ్ళపాక తిరువేంగళనాథుని పరమయోగి విలాసము | ... | 73 |
| 10. | వసు చరిత్ర – కావ్యానుశీలనము | ... | 80 |
| 11. | పాండురంగ మహాత్మ్యము – భక్తి ప్రబంధము | ... | 88 |
| 12. | కళాపూర్ణోదయము – వాస్తవ సౌందర్యజగత్తులు | ... | 97 |
| 13. | పద్యరచన విషయము | ... | 104 |
| 14. | శ్రీ అరవిందుల 'సావిత్రి' | ... | 107 |
| 15. | తెలుగు రచనలో ప్రతిబింబించిన శ్రీ అరవిందుల తత్త్వము | ... | 114 |
| 16. | అనుబంధాలకు అతీతంగా 'నేను' | ... | 120 |
| 17. | గురువును మించినది ఆత్మాన్వేషణ | ... | 127 |
| 18. | హైందవారాధనావిధులలో ముద్రల ప్రాధాన్యం | ... | 132 |
| 19. | ప్రాచీన కావ్యాలలో హిమాలయ సౌందర్యము | ... | 137 |
| 20. | భారతీయ చరిత్ర నిర్మాణం – ఆధారాలు, పరిశీలన | ... | 142 |
| 21. | సంస్కృత శబ్దార్థ కల్పతరువు – పదమాలా నిఘంటువు | ... | 151 |

# శ్రీ మద్రామాయణము
# తపోమయమైన ఇతిహాసము

తపశ్శబ్దం భారతీయ సంస్కృతిలో కేంద్ర స్థానంలో ఉన్న అంశం. జగజ్జన్మాది కారణమైన పరతత్త్వాన్ని సాక్షాత్కరించుకునే క్రమంలో మానవుడు పురోగమన శీలంగా అంతస్సులో పరిణమించే విధానం తపస్సని చెప్పవచ్చు. ఈ తపశ్చర్య సంకల్పం వల్ల భౌతిక సాధనం లేకుండానే అనంత చైతన్యాన్ని అనుభవంలోనికి తెచ్చుకునే పద్ధతి. తపస్సువల్ల ఊర్ధ్వ చైతన్యస్తరాలను – భౌతిక, ప్రాణిక, మానసిక స్తరాలను అతిక్రమించి, ఉన్మనీ చరమభూములకు వెలుతురును, శక్తులను ఇక్కడికి, భూమి మీదికి ఆకర్షించటం సాధ్యమవుతుంది.

తైత్తిరీయోపనిషద్భాష్యంలో శ్రీ విద్యారణ్యులు తపస్సును సర్వసాధకతమమని చెప్పి, ఈశ్వర సాధనకు అత్యంతము ముఖ్యమైన ఉపకరణమని పేర్కొన్నారు. మనస్సుకూ – అంతఃకరణానికీ, ఇంద్రియాలకూ ఒక సామరస్యం సాధించే కృషిలో తపస్సు ప్రధాన కార్యవిధానం. దీనివల్ల వృత్తులు, వాసనలు శమించి ఒక శాంతస్థితి సంభవించుతుంది. ఈ శాంతివల్ల చిత్తంలో అచ్చమైన నిశ్శబ్దం ఆవిర్భవించుతుంది. ఈ స్థితి పొందిన వ్యక్తి ఋషియై ఉన్నత మనోభూమికలోనికి – ఉన్నత, ప్రజ్వలత్, ప్రబుద్ధ అతిమనో దశలలోకి సులభంగా ప్రయాణాన్ని చేయగలుగుతాడు.

*తపసా దేవతా దేవతామగ్ర ఆయన్*
*తపసా ఋషయః సువ రన్వవిందన్*
*తపసా సపత్నాన్ ప్రణుదా మారాతీః*
*తపసి సర్వం ప్రతిష్ఠితం తస్మాత్తపః పరమం వదంతి*

(మహానారాయణోపనిషత్ –79–3)

తపస్సు వల్లనే దేవతలకు దేవత్వము, ఋషులకు స్వర్లోకము, శత్రువులను తొలగించు కొనుట కలుగుతున్నది. అందువల్ల తపస్సులోనే సర్వమైన ఉన్నత లక్ష్యము మోక్షప్రాప్తి నెలకొని ఉన్నది. దాని కన్న శ్రేష్ఠమైంది లేదు.

తపస్సు తన్ను తాను కుదించుకోవటం, అస్మిత యొక్క కేంద్రబిందువు లోనికి సంగమించటం. అక్కడ తాను బీజవద్భావం పొంది సాధకుడు మహావృక్షచైతన్యాన్ని తనలో అంతర్లీనమైన దాని భావ సాక్షాత్కారం పొందుతాడు. ఒక్కడు అన్నీ అవుతాడు. అన్నింటినీ తనలో సమావేశ పరచుకుంటాడు.

సృష్ట్యారంభంలో తపస్సే మూలధనం. బ్రహ్మదేవుడు తపస్సు చేసి వేదములను పొందాడు. తపశ్శక్తి చేత సృష్టిని కొనసాగించాడు. స్వాధ్యాయము – వేదాధ్యయనము, తపస్సు జమిలిగా, ఒక్కోచోట సమైక్యంగానూ కొనసాగాయి. అప్పుడు కృతయుగమే.

ఉత్తరకాండలో వాల్మీకి ఈ విధంగా చెప్పాడు.

*పురా కృతయుగే రామ బ్రహ్మ సర్వ మనుత్తమమ్*
*అబ్రాహ్మణోనైవ కశ్చి దతపాశ్చ నవిద్యతే*
*తస్మిన్ యుగే ప్రజ్వలితే బ్రహ్మభూతే హ్యనాపది*
*అమృత్యవో ద్విజాస్సర్వే జాయన్తే విగతామయాః* (ఉత్తర 74–9,10)

అప్పుడూ సర్వమూ బ్రహ్మమయమే ఒక ఆదర్శజగత్తు. సృష్టి అత్యుత్తమ స్థితిలో ఉన్నది అందరూ బ్రాహ్మణులే అప్పుడు తపస్వులు కానివారే లేరు. మృత్యువు లేదు. ఆపదలులేవు. రోగాలులేవు. కాని యుగక్రమంలో తపోబలం తగ్గుతూ వచ్చింది.

బ్రహ్మదేవుని కుమారుడు పులస్త్యుడు. ఈతడు స్వాధ్యాయనియతేంద్రియుడు– 'స్వాధ్యాయమకరోత్తత్ర తపసా భావితఃస్వయమ్' ఈ ప్రకరణాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేస్తే ఆదిలో తపస్సు ప్రధానంగా స్వాధ్యాయరూపమైందిగానే కానవస్తుంది. భగవద్గీత నాటికి ఈ భావం 'వాఙ్మయం తప ఉచ్యతే' అని మరల నిర్వచింపబడవలసి వచ్చింది. ఈనాడు స్వాధ్యాయమే ఇంద్రియనియమానికి తోడైంది. తపశ్చరణ యుక్తస్య శ్రామ్య మాణేంద్రియస్యచ (ఉత్తర 2–26) అని చెప్పుతున్నది.

ఈ తపశ్చర్య త్రేతాయుగంలో క్షత్రియులకు, ద్వాపరంలో వైశ్యులకు, కలిలో శూద్రులకు సంక్రమించినట్లు తెలియవస్తున్నది. (భావినీ శూద్రయోన్యాంతు తపశ్చర్యా కలౌయుగే అంటున్నాడు మహర్షి. అట్లాగే దేవాసుర మనుష్యులందరూ తపోమార్గంలో ప్రవర్తించేవారు. పులస్త్యుని కుమారుడు విశ్రవసుడు. అతని కుమారుడు కుబేరుడు తపస్సు చేసి ధనాధిపత్యాన్ని, దిక్పాలకత్వాన్ని పొందినాడని రామాయణం చెప్పుతున్నది. త్రేతాయుగంలోని రాక్షసుల తపస్సులూ, వరబలాలు, లోకక్షోభమూ, పురాణాలు, ఇతిహాసాలు వర్ణిస్తూనే ఉన్నాయి. ఈ తపస్సులు సత్యార్జవ శమోపేతములే ఐనా,

లోకంలో, అతిదుర్లభాలే అయినా ఆ శక్తులతో దేవాసురమనుష్యులను ఆదిదైత్యులు పీడించినారని తెలియవస్తున్నది. (ఉత్తర 5-11)

కాలక్రమంలో తపోవిధిలో, వికాసంలో చాలా మార్పులు వచ్చాయి. శరీరాన్ని అనేక క్లిష్టమైన సన్నివేశాలలో పెట్టి బ్రహ్మాదులను సాధించటం ఈ ధోరణి. అడవులలో ఏకాంతంగా నివసించటం, ఎండలకూ, వానలకూ, చలికీ శరీరాన్ని నిలిపి తపింప జేయటం పంచాగ్నిమధ్యలో తపించటం, ఏకపాదం మీద నిలువటం, పత్రాహారం, సలిలాహారం, వాయుభక్షణం, అనశనం ఇలా ఎన్నో విధాలుగా శరీరాన్ని క్షీణింప జేయటం, యుగాలకొద్దీ మంత్ర జపదీక్షల్లో ఈశ్వర సాక్షాత్కారానికై ఎదురుచూడటం ఇదంతా తపస్సే అయింది. స్వాధ్యాయము, జపము, ప్రాణాయామాదులు తపస్సాధనలే అయినవి. సాత్త్వికమైన తపస్సు, క్రమంగా రాజసమూ, తామసమూ అయింది. ఈ తపోబలంవల్ల దేవతలను, చివరకు త్రిమూర్తులనూ లొంగదీసుకోవటం ఆదర్శం అయింది. త్రిలోకాధిపత్యము, మృత్యురాహిత్యమూ, సర్వలోకాతిశాయి బలమూ వరములలో భాగమయినవి. తపోలక్ష్యం ఆధ్యాత్మికమైంది కాక అర్థకామ సమృద్ధి అయింది.

ఇచ్ఛాశక్తి ద్వారా విశ్వాంతరాళంలో ఉన్న నిగూఢ శక్తులను తన అధీనంలోనికి తెచ్చుకోవటం తపస్సుగా పరిణమించింది. వాల్మీకి అరణ్య కాండలో(6- 2,3,4,5) తపస్వులలో అనేక భేదాలను కంఠోక్తిగా వెల్లడించాడు. 1. వైఖానసులు, 2. వాలఖిల్యులు, 3. సంప్రక్షాళులు, 4. మరీచిపులు, 5. అశ్మకుట్టులు, 6. పత్రాహారులు, 7. దంతోలూఖలులు, 8. ఉన్మజ్జకులు 9. గాత్రశయ్యులు, 10. అశయ్యులు, 11. అభ్రావకాశులు 12. సలిలాహారులు 13 వాయుభక్షకులు, 14. ఆకాశనిలయులు 15. స్థండిలశాయులు, 16. వ్రతోపవాసులు 17. ఆర్ద్రపటవాసులు 18. సజపులు 19. తపోనిత్యులు 20. పంచ తపోన్వితులు. వీరందరూ బ్రహ్మతేజస్సుతో ప్రకాశిస్తు న్నారని, అష్టాంగయోగమును నిర్వహిస్తున్నారనీ వాల్మీకి వర్ణించాడు. రాక్షసులనుండి దండకారణ్యంలో తమకు రక్షణ కావాలని కోరటానికి వీరందరూ శ్రీరాముని దగ్గరకు వచ్చారు.

శ్రీమద్రామాయణం ఆరంభమే తపశ్శబ్దంతో జరుగుతుంది. వాల్మీకికి గురుస్థానంలో ఉన్న నారదుడు తపస్స్వాధ్యాయనిరతుడు. ఈ నారదునికి తపస్సుతో పాటు స్వాధ్యాయమూ ముఖ్యాంశమే. ఆయన తపోభూమిక నుండియే రామాయణం ఆవిష్కృతమైంది. ఈ మహాకావ్యానికి తపస్సు ముఖ్యకేంద్రము.

రామాయణ రచనకు ప్రేరణ వాల్మీకికి ఉషఃకాలంలో తమసానదికి స్నానార్థమై వెళ్లినప్పుడు కలిగింది. 'అకర్దమ మిదం తీర్థం భరద్వాజ నిశామయ రమణీయం ప్రసన్నాంబు సన్మనుష్య మనోయథా' బురదలేదు. నది పారదర్శకమైంది. సుఖం కలిగించే జలముతో కూడి సత్పురుషుని మనస్సులాగా ఉన్నది. ఈ తమస్సు, భౌమ అతిమానవ లోకాల నడిమి తెర వంటిది. వాల్మీకి చైతన్యంలో ఆవేళ తమసా నిమగ్నత ఈ తెరను తొలగించటం జరిగింది. ఇది ప్రతీకాత్మకమైన నదీ వర్ణనం. వాల్మీకి ప్రచేతనుల వంశానికి చెందిన వాడు. అందువల్ల ప్రాచేతనుడు. ఈ ప్రచేతశ్శబ్దం ఉన్నత మనో భూమికలను సూచిస్తుంది. క్రౌంచవధవల్ల కల్గిన శోకంలో ఆతని నోటనుండి ఒక శ్లోకం వినిర్గతమైంది అది కొత్త ఛందస్సు. పాదబద్ధము, సమాక్షరము తంత్రీలయ సమన్వితము.

చతుర్ముఖ బ్రహ్మ వాల్మీకికి సాక్షాత్కరించినప్పుడు నా అనుగ్రహంవల్లనే నీ నోట నుండి ఈ శ్లోకం వెలువడింది అన్నాడు. ఈ సంక్లిష్టమైన సృజనాత్మక ఆవిష్కారం వాల్మీకి అంతవరకు సాగించిన తపోభావం నుండి కలిగింది. ఈ సన్నివేశం భారతీయా లంకారికులు విపులంగా చర్చించారు.

సృజన మూలాలను, అన్వేషించే సందర్భంలో కాళిదాసు, ఆనందాభినవ గుప్తులు, ఈ సన్నివేశాన్ని అనుభవవేదిక నుండి విశ్లేషించారు. ఒక లౌకిక మానుషానుభవం చేతః పరిధులను అతిక్రమించి ఎలా విశ్వజనీనతను పొందుతున్నదో ఈ సన్నివేశం ఆధారంగా సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. రసానుభవం ఈ ప్రక్రియలో నుంచి ఉద్బుద్ధమైంది. కవి వైయక్తిక పరిమితులను దాటి విశ్వచైతన్యంతో సంవదిస్తాడు. మానుషానుభవం రసముగా సౌందర్యానుభవంగా పరిణమిస్తున్నది. ఇది ఆధారంగానే భవభూతి 'ఏకోరసః కరుణ యేవ' అనే సిద్ధాంతాన్ని నిర్మించాడు.

అనేక విధాలైన తపోమార్గాలను సిద్ధులను రామాయణం ప్రదర్శించింది. రావణ కుంభకర్ణులు, మేఘనాదుడు, రాజసిక తామసిక తపో విధానాలలో సాగినారు. త్రిలోకాధిపత్యం, సర్వైశ్వర్య ప్రభుత వారికి లక్ష్యాలయినాయి. విభీషణుని తపస్సు సాత్త్విక మార్గంలో ప్రవర్తించింది.

భగీరథుని గాథలో అతని తపస్సు రాజసికంగా నడిచింది. స్వర్లోకం నుంచి గంగానది ఆయన తపోబలం వల్ల క్రిందికి దిగివచ్చింది. రామాయణంలోని ఋషులలో విశ్వామిత్రుని తపస్సాధన ఆశ్చర్యం కలిగించేది. వశిష్ఠుని చేత భంగపడి ప్రతీకార బుద్ధితో మొదలైన ఆయన తపస్సు క్రమంగా ఒక్కో ఘట్టాన్ని దాటుతూ ముందుకు

సాగింది. ఋషిశ్రేణిలో అన్ని దశలనూ ఆయన క్రమంగా అధిరోహిస్తూ బ్రహ్మర్షి స్థానం చేరుకున్నాడు. ఎన్నో సన్నివేశాలలో తపోభంగం జరిగింది. అంతర్బహిశ్శక్తులచేత పరాభూతుడైనాడు. ఐనా మానవుడు స్వసంకల్పంతో స్వప్రయత్నంతో తామసిక రాజసిక స్థితులను అతిక్రమించి సాధింపలేనిది ఏదీ లేదని ఆయన తపశ్చర్య నిరూపించింది. విశ్వామిత్రుడు గాయత్రీ మంత్రదష్ట. త్రిశంకు స్వర్గస్రష్ట. వశిష్ఠుని తపోబలం ఈగాథ ద్వారానే మనకు వెల్లడి అయింది. ఆయన సత్త్వమే ఆయనను సర్వోన్నతునిగా నిలబెట్టింది.

రామాయణంలో భార్గవరాముడు అవతారమైన ఋషి. బ్రహ్మతత్త్వము రాజసికరూపంలో ఈతని ద్వారా వ్యక్తమైంది. ఈశ్వరుని దుష్టసంహారకత్వం పరశు రాముని అభివ్యక్తిలో ఉన్నది. శివవిష్ణు తేజస్సుల సంగమం ఈ అవతారం.

పౌరాణిక సంప్రదాయంలో త్రిమూర్తులు తపస్వులే. వారెప్పుడూ తపస్సులో నిమగ్నమై ఉంటారు. బ్రహ్మదేవుడు పద్మాసనంలో, శివుడు వీరాసనంలో మహావిష్ణువు శయనాసనంలో లేదా యోగనిద్రలో తపోనిష్ఠలో ఉంటారు. 'సతపోఽతప్యత' ప్రజాపతి సృష్ట్యారంభంలో తపస్సు చేసినట్లు వేదం చెప్తున్నది. నారాయణీయంలో రుద్రుని గురించి చెప్తూ 'విశ్వాధికో మహర్షిః' అని పేర్కొంటున్నది.

శ్రీరాముడు కూడా అరణ్యవాసం తాపసవ్రతమే. శ్రీమద్రామాయణ కల్ప వృక్షంలో దశరథుని యజ్ఞాన్ని వర్ణిస్తూ విశ్వనాథ అంటాడు నారాయణుడు – బదరికాశ్రమముని వేషంలో హవిస్సు లందుకోవటానికి వచ్చాడని. తన బహుకల్ప తపస్విరూపంలో ఆయన దర్శనమిచ్చినాడని ఆ వృద్ధమునిని బుజం మీద శార్ఙ్గధనువు లేకపోతే గుర్తుపట్టేవారు కాదట దేవతలు. రామావతారం ఎత్తేందుకు నారాయణుడు ఎన్ని తపస్సులను వ్యయింపజేసినాడో కవి అంటాడు. 'ఎన్ని మహాయుగంబుల తపస్సు వ్యయించితో రాముడన్నట్టి, అవతారము పడయ నఖండమైన కాలమ్ము జన్నియావై పిండ పాలజున్నైన రాముడవని వర్ణిస్తాడు కవి (విశ్వనాథ మధ్యాక్కరలు శేషగిరి 64)

శ్రీ గురుదేవులు ఒక సందర్భంలో అన్నారు– శ్రీరాముడు తపఃఫలమైన సమాధిదశలోనే మొత్తం జీవించినాడు. తన ప్రవృత్తి అంతా 'నిద్రపోతూ నడిచే వాని' వలె సమాధిలో ఉంటూనే బ్రతుకును సాగించటం. అందువల్లనే – సమాధిదశ వల్లనే తాను విష్ణువునన్న సంగతి గుర్తించలేదనీ, మామూలు మనుష్యుడుగా జీవించినాడనీ వారు చెప్పారు.

బాలకాండలో ఋష్యశృంగుని వృత్తాంతం ఉన్నది. అతడు ప్రకృతి బిడ్డ. ప్రకృతి ఒడిలోనే పుట్టిపెరిగి స్త్రీ పురుషవివక్ష ఎరుగనంత అచ్చమైన అమాయికతలో అతడు పెరిగాడు. అందువల్లనే ప్రకృతి అతనిని అనుసరిస్తుంది. ఎక్కడికి వెళ్లినా మబ్బులు వెంట సాగి వర్షిస్తాయి. అవికృతమైన ప్రకృతి ఆయన వల్ల ప్రతీకాత్మకంగా వ్యక్తమవు తున్నది. అడవిలో పెరిగిన ఈ ముని భూమికి, సహజమైన సృష్టి శక్తికి చిహ్నం. అందువల్లనే దశరథుని యజ్ఞంలో ఇతడు ప్రధాన భూమిక వహించటం.

రామాయణంలో వశిష్ఠుడు దశరథుని యజ్ఞ నిర్వాహకుడు. విశ్వామిత్రుని వెంట శ్రీరామలక్ష్మణులను పంపమని దశరథుని ఒప్పించినాడు. అతడు అచ్చమైన సత్త్వగుణప్రతీక. బాలకాండలో మనకు ప్రధానంగా కానవచ్చే ఋషులు వశిష్ఠ, విశ్వామిత్ర, ఋష్యశృంగ, పరశురాములు. ఇంకా జనకుని వంటి రాజర్షి ప్రసక్తీ, గౌతమశతా నందాదులు ప్రసక్తీ వస్తుంది.

అయోధ్యకాండలో జాబాలినీ, అత్రి అనసూయలను చూస్తాము. అత్రి అన సూయలు సీతారాములను ఆశీర్వదించారు. అనసూయ వైభవాన్ని చెప్పుతూ ఆమె తన తపశ్శక్తితో కరువులో అల్లల్లాడే ప్రజలకు పదేండ్లపాటు ఆహారాన్ని సృష్టించి అందించింది. ఆమెను తపస్వి అనీ, ధర్మచారిణి అనీ వాల్మీకీ ప్రస్తుతిస్తాడు. జాబాలి శ్రీరాముని మరల అయోధ్యకు మరలించేందుకు నాస్తికవాదాన్ని ప్రబోధిస్తాడు. అనసూయ నాటి స్త్రీ తాపసులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. భరద్వాజుడు ప్రధానంగా భక్తుడైనట్లు గోచరిస్తాడు.

తపోభావ దృష్టిలో చూస్తే అరణ్యకాండ రామాయణానికి మధ్యమణి వంటిదనే చెప్పాలి. శ్రీరాముడు ఋషిసమూహం మధ్యలోనే చరిస్తాడు. అతనిని ఋషులు సమర్చించటంతోనే ఈ కాండ ప్రారంభం అవుతుంది.

శ్రీరాముని శరభంగుని ఆశ్రమ ప్రవేశం దీనిలోని ప్రముఖ సన్నివేశం. తన తపస్సుచేత ఊర్ధ్వలోకాలన్నింటినీ, ఆయన లోబరచుకొన్నవాడు. ఆయన దేవప్రభావుడు. ఇంద్రుడు ఆయనను దర్శించి బ్రహ్మలోకానికి తీసుకొని పోవటానికి వచ్చాడు. ఆయన శ్రీరాముణ్ణి – శ్రీ మహావిష్ణువు అవతారాన్ని మనుష్యరూపంలో చూచి తరించేందుకు దేహంతో నిలచివున్నాడు. ఆ మహర్షి రామునకు స్వర్గాది బ్రహ్మలోకపర్యంతము తన తపస్సముపార్జితాలైన వానిని అర్పింపదలచినాడు. రామునిది ప్రచ్ఛన్నంగా నిలచివున్న బహుకల్పనిత్యతపస్సు. అందువల్ల ఆయన 'అహ మేవాహరిష్యామి సర్వ లోకా న్మహామునే'

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Samarchana**

* * *